**కథ**

# అదృష్టం

◆ పి.అశోక్ కుమార్ ◆

**ఈ మధ్య వెంకటాద్రికి కళ్ళు మూసినా కళ్ళు తెరిచినా పక్కింటి యాదగిరి గుర్తుకు రావడానికి కారణం.**

వారం రోజుల క్రితం నల్లావద్ద క్యూ విషయమై గొడవ జరిగినప్పుడు అంతమంది ఆడవాళ్ళ ముందు సభ్యత, సంస్కారాన్ని మరిచి వెంకటాద్రిని చెప్పుతో కొట్టాడు అతడు.

ఆనాటి నుండి అతడిని చూడగానే వెంకటాద్రికి ప్రతీకారంతో గుండె రగిలిపోతోంది. తీరిక దొరికినప్పుడల్లా అతడిపై ప్రతీకారాన్ని ఎలా తీర్చుకోవాలని ఆలోచిస్తున్నాడు.

ఒకనాటి శుభోదయాన మెరుపులాంటి ఆలోచన వచ్చింది వెంకటాద్రికి. వెంటనే ఏ మాత్రం ఆలస్యం చేయకుండా పబ్లిక్ ఫోన్ వద్దకి నడిచి ఫైర్ స్టేషన్‌కి ఫోన్ చేసాడు వెంకటాద్రి. తన పేరు యాదగిరి అని చెప్పి నామాపూర్ బస్టాండ్‌లో కుడి ప్రక్కన ఉన్న గుడిసెలు అంటుకుని మండుతున్నాయని, వెంటనే ఫైర్ మోటారును పంపవలసిందని కంగారు నటిస్తూ చెప్పి, యాదగిరి పూర్తి అడ్రసు కూడా చెప్పాడు వెంకటాద్రి.

నిజానికి అగ్ని ప్రమాదం జరగకున్నా జరిగిందంటూ ఫైర్ స్టేషన్ వారికి ప్రత్యక్షంగా గాని పరోక్షంగాగాని సమాచారం అందజేస్తే ఆ నేరానికి మూడు నెలలు మించకుండా జైలుశిక్షగాని, నూరు రూపాయలకు మించకుండా జరిమానా కాని, అవసరమైతే ఈ రెండింటితోగాని శిక్షిస్తారని వెంకటాద్రికి ఓ లాయరు చెప్పాడు.

ఆ విషయం అప్పుడే గుర్తుకు రావడం — దాన్ని యాదగిరి పై ప్రయోగించడం జరిగాక తెలిసిన దేవుడికల్లా మొక్కుకుంటున్నాడు వెంకటాద్రి యాదగిరికి మూడునెల్ల కారాగార శిక్ష పడేలా చూడమని.

ఎప్పుడు పోలీసులొస్తారా, ఎప్పుడు యాదగిరిని అరెస్ట్ చేసి తీసుకెళ్తారా అని ఎదురు చూస్తున్న వెంకటాద్రికి రెండు గంటల తర్వాత ఫైర్ స్టేషన్ ఆఫీసర్ జీప్‌లో రావడం సంతోషాన్ని కలిగించింది.

●●●

> ★ స్టేషన్ ఆఫీసర్ జీప్‌లోనుండి దిగి యాదగిరి ఇంటికి వెళ్తుంటే కసిగా అనుకున్నాడు వెంకటాద్రి.

●●●

జీప్ యాదగిరి ఇంటి ముందుకు వచ్చి ఆగగానే పరుగులాంటి నడకతో అక్కడికి వెళ్ళాడు వెంకటాద్రి. అప్పటికే చాలా మంది ఆడా మగా అక్కడ గుమిగూడారు.

స్టేషన్ ఆఫీసర్ జీప్‌లో నుండి దిగి యాదగిరి ఇంట్లోకి వెళ్తుంటే కసిగా అనుకున్నాడు వెంకటాద్రి "ఒరే నాకొడకా... ఆనాడు క్యూలోకి చొచ్చుకు రావడం నాది తప్పే అని ఒప్పుకున్నా వదలకుండా అందరి ముందు చెప్పుతో కొడతావా...! ఇప్పుడు చూడు నా తడాఖా... మూడు నెల్లు జైల్లో మగ్గి.... కాలనీలో తలెత్తుకుని తిరగ లేక సిగ్గుతో చావాలి."

స్టేషన్ ఆఫీసర్‌తోపాటు ఏమీ తెలీనట్టు తను కూడా లోపలికి నడిచాడు వెంకటాద్రి.

"యాదగిరి మీరేనా...?" యాదగిరిని చూస్తూ స్టేషన్ ఆఫీసర్ అడుగుతుంటే లోలోన కసిగా నవ్వుకున్నా పైకి మాత్రం సానుభూతిగా అన్నాడు వెంకటాద్రి తొందర తొందరగా.

"ఇతనే సర్. మీరెందుకొచ్చారో చెప్పండి సర్. మా యాదగిరి చాలా మంచివాడు ఎవరికీ ఏమాత్రం అపకారాన్నీ తలపెట్టడు... మరోదే అనబోతుంటే వెంకటాద్రిని వారించి అన్నాడు ఆఫీసర్ విసుగ్గా.

"ఆగవయ్యా కాకిలా ఎందుకు అరుస్తావ్. అపకారం కాదు ఉపకారమే చేసాడు. యాదగిరిగాని సమయానికి ఫోన్ చేసి చెప్పకపోయుంటే ఈ పాటికి వందల గుడిసెలు కాలిపోయి వేలమంది నిరాశ్రయులై పోయేవారు. సమయానికి ఫోన్ చేసి చెప్పి

● ● ●

## ★ ఒకనాటి శుభోదయాన మెరుపు లాంటి ఆలోచన వచ్చింది వెంకటాద్రికి.

● ● ●

నందుకు అభినందించడానికి వచ్చాను...''

మొదట మట్టూ మూగిన జనానికి విషయం అర్థంకాలేదు. అర్థమయ్యాక యాదగిరిని అభినందనలతో ముంచెత్తుతుంటే పిచ్చెత్తినట్టయింది వెంకటాద్రికి. తేలుకుట్టినవాడిలా విందులువేస్తూ అక్కడి నుండి తప్పుకున్నాడు వెంటనే.

●



## సమీక్ష

### ''జాబిలిమీద సంతకం''

రచన: మల్లాది వెంకటకృష్ణమూర్తి
వెల: 30 రూ.లు. పేజీలు: 235
ప్రమురణ: నవసాహితి బుక్‌హౌస్, ఏలూరు రోడ, విజయవాడ—520 002.

ఊహకీ, నిజానికీ మధ్య ఘర్షణ. అనురాగానికీ, ఆకర్షణకీ మధ్య సంఘర్షణ. భర్త శంకర్రావు, భార్య లోహిత! ఆమెకు పరిచయమున్న మరో పురుషుడు డాక్టర్ శాంతారాం!

మధ్య తరగతి సంసారంలో పోటువేసుకొనే ఒదుదుదుకులను తట్టుకొంటూ, సాంప్రదాయాలకూ, ఆచారాలకూ, నీతినియమాలకు తల వంచి, తనలో తాను నలిగి పోయిన ఓ స్త్రీమూర్తి కథ ఇది. ఆమె మానసిక పరిస్థితిని ఎంతో సున్నితంగా, సునిశితంగా, సహజత్వానికి దగ్గరలో, హృదయానికి హత్తుకొనేలా రచించారు మల్లాది. ఈనాటి నవలా ప్రపంచంలోకి అడుగుపెట్టిన అరుదైన నవల.

గతంలో మల్లాది అందించిన మందాకిని, ప్రవంతి, అందమైన జీవితం నవలల కోవలోకి చేరిన మరో విశిష్టమైన నవల ఇది.




— 'శర్మాజీ'